ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

శనివారం, డిసెంబరు 11, 2010

13 వ శా. స. VI సమావేశం, వాల్యూం -- VIII నంబరు -- 2

శక సంవత్సరం - 1932, అగ్రహాయణం - 20

## SATURDAY, THE 11th DECEMBER, 2010

**13 L.A. VI SESSION, VOL—VIII No. - 2**

***20 - Agrahayan, 1932 - S.E.***

#

శాసనసభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ పి. సత్యనారాయణ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎస్.టి.పి. శ్రీనివాసన్<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ కె. వెంకటేశ్వర రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయరాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రామ నరసింహం |

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

**( 13వ శాసన సభ : )**
**(6వ సమావేశం : రెండవ రోజు)**

**శనివారం, డిసెంబరు 11, 2010**

సభ ఉ. గం. **9.00** లకు ప్రారంభమైనది

( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమం
    వాయిదా తీర్మానాల అనుమతి గురించి
2. సభా కార్యక్రమం
    వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)
3. ప్రభుత్వ బిల్లులు
    i) 2010, ఆంధ్రప్రదేశ్ సూక్ష్మరుణ సంస్థల (వడ్డీ వ్యాపార క్రమబద్ధీకరణ) బిల్లు
    ii) 2010, హైదరాబాదు మహానగర పాలక కార్పొరేషను (సవరణ) బిల్లు
    iii) 2010, ఆంధ్రప్రదేశ్ మహిళా స్వయం సహాయక సంఘాల (వ్యవసాయ భూమి లీజుకిచ్చు) బిల్లు (ప్రతిపాదించబడినవి)
4. సభా కార్యక్రమం
    వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

---------

సభ ఉ. గం.9.00 లకు ప్రారంభమైనది

( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

MR. DEPUTY SPEAKER:- (1) Adjournment Motion given notice of by Sri B.Satyananda Rao garu and others regarding payment of compensation to ryots and purchase of discolored paddy is disallowed.

(2) Adjournment Motion given notice of by Sri Eatala Rajender garu and others regarding withdrawal of false cases foisted on students and agitators is disallowed.

(3) Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi garu and others regarding withdrawal of cases on innocent muslim youth during communal incidents in Hyderabad is disallowed.

(4) Adjournment Motion given notice of by Sri G. Mallesh garu and other Member regarding the withdrawal of false cases against students in the State is disallowed.

(5) Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy garu regarding the working conditions of Home guards due to lack of job security, proper salary and other facilities is disallowed.

("రాష్ట్రాన్ని ముంచిన అకాల వర్షాలు, రైతులకు మిగిలిన కడగండ్లు, నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి'' అనే ప్లకార్డును పి.ఆర్.పి. సభ్యులు ప్రదర్శిస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: దయచేసి సభ్యులందరూ సహకరించాలి. ఈ రోజు ప్రధానంగా రైతుల సమస్యలపైన చర్చ చేపడదామని ప్రభుత్వం అంగీకరించింది. దయచేసి సహకరించండి.

(పి.ఆర్.పి. సభ్యులు పోడియం దగ్గరకు వచ్చి అంతరాయం కలిగించసాగారు.)

ప్రధానంగా రైతుల సమస్యలపై చర్చించుకుందాము. నా మనవి ఏమిటంటే , అందరూ సహకరిస్తే చక్కటి మెసేజ్ శాసనసభ నుండి అందరం ఇవ్వగలుగుతాము. ప్రభుత్వం మాట్లాడడానికి సిద్ధంగా ఉంది.

(పి.ఆర్.పి. సభ్యులు '' రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి, రంగు మారిన ధాన్యాన్ని వెంటనే కొనాలి'' అనే నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

(" 7, 87,94,112 అవి ర్యాంకులు కాదు, మా విద్యార్థులపై పెట్టిన కేసులు ఎత్తి వేయాలి'' అనే ప్లకార్డులను టిఆర్ఎస్ సభ్యులు సభలో ప్రదర్శిస్తూ పోడియం దగ్గరకు వచ్చి అంతరాయం కలిగించసాగారు.)

మీరందరూ సహకరిస్తే ప్రభుత్వం తరపున మంచి మెసేజ్ ఇవ్వగలుగుతాము. ప్లీజ్ కోపరేట్. రైతుల సమస్యల పైన చర్చ తీసుకుంటున్నాము. ఈ రోజు సభ సజావుగా జరిగేలా ప్రయత్నం చేయండి. ఐ రెక్వెస్ట్.........

(టి.ఆర్.ఎస్. సభ్యులు '' జై తెలంగాణా, జై తెలంగాణా, విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి'' అనే నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు. పి.ఆర్.పి. సభ్యులు కూడా పోడియం దగ్గర నిలబడి స్లోగన్స్ చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

శ్రీ డి. శ్రీధర్‌బాబు (శాసనసభ వ్యవహారాల శాఖామంత్రి): అధ్యక్షా, గౌరవసభ్యులు లేవనెత్తే అంశాలు మనం బి.ఎ.సి. లో డిస్కస్ చేయడం జరిగింది. రైతుల విషయంలో పి.ఆర్.పి. సభ్యులను కోరుతున్నాను. రైతుల విషయంలో కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చాము. క్వశ్చన్ అవర్‌లో రైతుల గురించి ప్రభుత్వం దగ్గర నుండి ఎక్కువ సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేయండి. రైతు సంక్షేమ ప్రభుత్వంగా నిలబడ్డ ప్రభుత్వం కనుక అన్ని విషయాలు డిస్కస్ చేయవచ్చు. టి.ఆర్.ఎస్. కు సంబంధించిన గౌరవసభ్యులను కూడా కోరుతున్నాను. నిన్న కూడా సమయం వృధా అయింది. సభను సజావుగా నడిపించడానికి ప్రయత్నం చేయమని కోరుతున్నాను. స్టేట్‌మెంట్ ఇవ్వడానికి ప్రభుత్వం రెడీగా ఉంది. ఏ విధమైన ఇబ్బంది లేదు. మరొక్కసారి గవర్నమెంట్ తరపున అప్పీల్ చేస్తున్నాను.

MR. DEPUTY SPEAKER:Government has made an appeal. I request all the Members to cooperate. సభ సజావుగా జరగడానికి దయచేసి అందరూ ప్రయత్నించాలి. ప్లీజ్ కోపరేట్. ఈ సమావేశాలు చాలా తక్కువ రోజులున్నాయి. కాబట్టి అందరూ సహకరించాలి. రైతుల సమస్యలపై చర్చించవలసిన అవసరం మనందరికీ ఉంది.

(Interruptions)

The House is adjourned for 15 minutes.

Then the House was adjourned for 15 minutes at 9-05 a.m.

ఉ.10.10

(House re-assembled at 10.12 AM with the Hon’ble Deputy Speaker in the Chair)

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

(పోడియం వద్ద ఉన్న పి.ఆర్.పి. సభ్యులు "నష్టపోయిన రైతులకు వెంటనే నష్ట పరిహారం ఇవ్వాలి" అని నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించసాగారు)

(ఈ సందర్భంలో టి.ఆర్.ఎస్. సభ్యులు పోడియం వద్దకు చేరుకుని "విద్యార్థులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలి" అని నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించసాగారు)

(పి.ఆర్.పి., టి.ఆర్.ఎస్. సభ్యులు స్పీకర్ పోడియం వద్ద నినాదాలు చేస్తుండగా కొంత మంది టి.డి.పి. సభ్యులు కూడా పోడియం వద్దకు చేరుకున్నారు)

MR.DEPUTY SPEAKER: This is very unfortunate. రైతుల సమస్యలను చర్చించుకుందామని మీరందరూ కోరిన మేరకు ప్రభుత్వం కూడా అంగీకరించింది. నిన్న ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు.

(టి.ఆర్.ఎస్., పి.ఆర్.పి. సభ్యుల నినాదాలు కొనసాగింపు)

(అంతరాయం)

We have some Business to do. దయచేసి సహకరించండి. Please co-operate. The Minister for Legislative Affairs will move the motion for introduction of the Bills.

## ప్రభుత్వ బిల్లులు

## 2010, ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ రుణ సంస్థల (వడ్డీ వ్యాపార క్రమబద్ధీకరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

DEPUTIZING THE MINISTER FOR INDIRA KRANTHI PATHAM, PENSIONS, SELF HELP GROUPS, WOMAN DEVELOPMENT, CHILD WELFARE, DISABLED WELFARE & JUVENILE WELFARE, MINISTER FOR CIVIL SUPPLIES & LEGISLATIVE AFFAIRS (SRI D. SRIDHAR BABU), I beg to move:

“That leave be granted to introduce the Andhra Pradesh Micro Finance Institutions (Regulation of Money Lending) Bill, 2010."

MR. DEPUTY SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Micro Finance Institutions (Regulation of Money Lending) Bill, 2010."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

### 2010, హైదరాబాదు మహానగర పాలక కార్పొరేషను (సవరణ) బిల్లు
### (ప్రతిపాదించబడినది)

DEPUTIZING THE MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT, MINISTER FOR CIVIL SUPPLIES & LEGISLATIVE AFFAIRS (SRI D. SRIDHAR BABU), I beg to move:

"That leave be granted to introduce the Greater Hyderabad Municipal Corporation (Amendment) Bill, 2010."

MR. DEPUTY SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Greater Hyderabad Municipal Corporation (Amendment) Bill, 2010."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

### 2010, ఆంధ్రప్రదేశ్ మహిళా స్వయం సహాయక సంఘాల (వ్యవసాయ భూమి లీజుకిచ్చు) బిల్లు
### (ప్రతిపాదించబడినది)

DEPUTIZING THE MINISTER FOR INDIRA KRANTHI PATHAM, PENSIONS, SELF HELP GROUPS, WOMAN DEVELOPMENT, CHILD WELFARE, DISABLED WELFARE & JUVENILE WELFARE, MINISTER FOR CIVIL SUPPLIES & LEGISLATIVE AFFAIRS (SRI D. SRIDHAR BABU), I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Self Help Groups Women (Leasing of Agriculture Land) Bill, 2010."

MR. DEPUTY SPEAKER: Motion moved. Now the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Self Help Groups Women (Leasing of Agriculture Land) Bill, 2010."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

MR.DEPUTY SPEAKER: All the questions are postponed.

I once again request the Hon'ble Members to please co-operate. రైతుల సమస్యల పైన చర్చించుకోవలసిన సందర్భం ఈ శాసన సభలో ఉంది. దయచేసి మీరందరూ సహకరించండి. ప్రభుత్వం తరపున కూడా దీన్ని గురించి సానుకూలంగా స్పందిస్తున్నది. విద్యార్థులపైన ప్రత్యేకంగా కేసుల గురించి కూడా స్పందించడానికి ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇవ్వడానికి ముందుకు వచ్చింది కాబట్టి దయచేసి మీరందరూ సహకరించండి.

(అంతరాయం కొనసాగింపు)

We cannot waste the time of the House like this. రాష్ట్రంలో ప్రజలందరూ రైతు సమస్యల పైన, విద్యార్థులకు ఉన్న సమస్యలపైన చర్చించుకోవడానికి అందరూ ఎదురు చూస్తున్నారు. దయచేసి సహకరించండి. సమావేశాలకు మనం కేవలం ఆరు రోజులే కేటాయించుకున్నాం. I am requesting all the Floor Leaders to call your Members back.

(నినాదాల కొనసాగింపు)

Please resume your seats. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఈ రెండు అంశాల పైన స్టేట్‌మెంటు ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. దయచేసి సహకరించండి.

(ఈ సందర్భంలో టి.ఆర్.ఎస్. సభ్యులు " జై తెలంగాణా " అని నినాదాలు చేయసాగారు)

ప్రభుత్వం స్టేట్‌మెంటు ఇవ్వడానికి ఒప్పుకుంది. I request the Hon'ble Members - please cooperate. సభ సజావుగా నడవడానికి మీరందరూ సహకరించాలి. It is very unfortunate. ప్రధానమైన సమస్యలను చర్చించుకోవడానికి ఉపయోగించుకోవలసిన వేదిక ఇది. బి.ఎ.సి.లో నిర్ణయించిన మేరకు అగ్రికల్చర్ సమస్యల పైన, రైతుల సమస్యల పైన చర్చించుకున్న తరువాత వెంటనే స్టేట్‌మెంటు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

(సభకు తీవ్ర అంతరాయం)

It is very unfortunate. House is adjourned for half an hour.

(The House then adjourned at 10.17 AM)

మ.12.00

(విరామానంతరం సభ మ.12.00 గంటలకు పునఃప్రారంభమైంది. గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

(సభ ప్రారంభమైన వెంటనే టీ.డీ.పీ., ప్రజారాజ్యం, తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులు "విద్యార్థులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలి.. రైతుల సమస్యలపై చర్చ ప్రారంభించాలి" అని గట్టిగా నినాదాలు చేస్తూ గౌరవ సభాపతి గారి పోడియాన్ని చుట్టిముట్టి సభకు అంతరాయం కలిగించసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: అన్నదాత గురించి, ఈ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించుకుందామని మనమందరం ఒప్పుకున్నాము. శాసనసభా సమయాన్ని ఈ విధంగా మనమందరం వృధా చేసుకోవడం చాలా బాధగా వుంది... చాలా బాధగా వుంది. I have tried my level best. గౌరవ శాసన సభ్యులను, వాళ్ల నాయకులను కూర్చోబెట్టి ఇంతసేపూ నేను చర్చించాను. అందరూ కూడా రైతుల సమస్యలపైన చర్చిద్దామని ఒప్పుకుంటున్నారు. మీరందరూ కూడా సహకరిస్తే... ఇప్పుడు హోం మినిస్టర్ గారు ఒక ప్రశ్న గురించి కౌన్సిల్‌లో వున్నారు. వారు రాగానే దీన్ని గురించి కూడా మనం చర్చించుకోవచ్చు. ఈ లోపు రైతుల సమస్యల గురించి మనమందరం అంగీకరించిన విధంగా షార్ట్ డిస్కషన్‌లో వరదల వల్ల, వర్షాల వల్ల నష్టపోయిన రైతుల గురించి, వారి సమస్యల గురించి మనము ముందు షార్ట్ డిస్కషన్ టేకప్ చేద్దాము. ఖచ్చితంగా హోం మినిస్టర్ గారు శాసనసభలోకి రాగానే స్టేట్‌మెంట్ ఇవ్వడానికి ప్రభుత్వం తరఫున సిద్ధంగా వున్నారు. ఇది ఏ మాత్రం సబబు కాదు. మనము బి.ఏ.సీ. లో నిర్ణయించుకున్నాము. దాని తరువాత, మీ సమస్యల గురించి, రాష్ట్రంలో ప్రత్యేకంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న ఈ కేసుల విషయం గురించి ఖచ్చితంగా శాసన సభ వైపు నుండి అందరికీ సానుభూతి వుంది. కాబట్టి, ఈ విధంగా మనం సమయాన్ని వృధా చేసుకోవలసిన సందర్భం కాదిది. ఇది సబబు కాదు. This is not fair. I am once again appealing to all the Members.

("విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలి " అంటూ తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

Yes.... Yes... I do agree that the issue of the cases against students is of utmost priority. All of us feel the same way. At the same time, రైతుల సమస్యలు, వాళ్లు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించవలసిన అవసరం వుంది. You should cooperate with the Chair. The Business of the House should go on. చాలా బాధాకరమైన పరిస్థితి ఇది. రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మనం చర్చించుకోకపోతే శాసనసభలో సమయాన్ని ఈ విధంగా వృధా చేసుకోవడం ఏ మాత్రం సబబుకాదు. I am appealing to all the Members irrespective of the parties to please cooperate. దయచేసి సహకరించండి. I am assuring you, హోమ్ మినిస్టర్ గారు కౌన్సిల్ నుండి ఇక్కడికి

రాగానే వారి ద్వారా స్టేట్‌మెంట్ ఇప్పిస్తాను. I am giving you the assurance. దాని పైన మనము చర్చించుకుందాము. ఈ లోపు మీరందరూ కూడా దయచేసి సహకరించండి. మనమందరం కూడా బీ.ఏ.సీ. లో ఒప్పుకున్న విషయం రైతుల సమస్యల గురించి టేకప్ చేద్దాము. రైతుల సమస్యల గురించి ముందు మీరు టేకప్ చేయండి. Please resume your seats. రైతుల సమస్యల గురించి, we will take up short discussion. మొదట ఆ అంశం టేకప్ చేద్దాము. విద్యార్థులపై కేసుల విషయం కూడా ఇంపార్టెంటు. అది కూడా ముఖ్యమైన అంశము. ఖచ్చితంగా దాన్ని గురించి కూడా చర్చిద్దాము. దయచేసి ఈ వేదికను ఉపయోగించుకోండి. ఆ అంశం గురించి మీకు ఖచ్చితంగా సమయం కేటాయిస్తాను.

(తెలుగుదేశం, ప్రజారాజ్యం మరియు తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీలకు సంబంధించిన గౌరవ సభ్యుల నుండి సభకు తీవ్ర అంతరాయం కొనసాగింపు)

This is not the way the House should run. ఇది ఏ మాత్రం కూడా కరెక్టు కాదు. Please.. Please.. all of us have the responsibility towards the farmers and the students. రెండు ప్రధానమైన సమస్యలను మనం గుర్తించాము. తప్పకుండా వాటి గురించి చర్చించుకుందాము. I am appealing to all the Members to please resume your seats. ఖచ్చితంగా రైతుల గురించి మనం షార్ట్ డిస్కషన్ టేకప్ చేద్దాము.

(అంతరాయం కొనసాగింపు)

I request all the Members to go back to their respective seats.

(Interruptions continued)

Order should be restored in the House. All the Hon'ble Members, I once again request you to please go back to your seats. మీ సమస్య గురించి నేను ప్రస్తావించి చెబుతున్నాను కదా మీకు! Please go back to your seats. We will take up short discussion on the farmers issue. Please go back to your seats.

(ప్రజారాజ్యం పార్టీ గౌరవ సభ్యులు " రైతుల సమస్యలపై వెంటనే చర్చ ప్రారంభించాలి " అని నినాదాలు చేస్తూ గౌరవ ఉప సభాపతి గారి పోడియం వద్ద నిలబడి సభకు అంతరాయం కలిగించసాగారు)

అది కూడా టేకప్ చేస్తున్నాము. దయచేసి మీరు కూర్చోండి. We will take up short discussion. Please sit down. Please sit down.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు కొందరు " స్టేట్‌మెంట్‌లు వద్దు. చిదంబరం స్టేట్‌మెంట్ ఇచ్చి సంవత్సరం అయ్యింది, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తే పదేళ్లు పడుతుంది. ఒక్కమాట ముఖ్యమంత్రి గారిని కేసులన్నింటినీ ఎత్తివేస్తామని చెప్పమనండి. అప్పుడు సభ సజావుగా జరుగుతుంది " అని అన్నారు.)

I have already asked the Home Minister's presence in the House. I have already asked the Home Minister to come to the House. విద్యార్థుల పై కేసుల విషయమై తప్పకుండా ప్రభుత్వం నుంచి స్టేట్‌మెంట్ మనం తీసుకుంటాము. I need to get the House back to order. ఇప్పుడు మీ సమస్య ఏమిటండీ? ( తెలుగు దేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులను ఉద్దేశించి).

(" రైతుల సమస్యలపై చర్చించాలి" అని తెలుగుదేశం పార్టీ సభ్యులు అనసాగారు)

రైతుల సమస్యల గురించి షార్ట్ డిస్కషన్ టేకప్ చేద్దామండీ. వరదల వల్ల, అధిక వర్షాల వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై షార్ట్ డిస్కషన్ టేకప్ చేద్దాము.

("విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలి " అంటూ తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీకి చెందిన గౌరవ సభ్యులు నినాదాలు చేయసాగారు)

హోం మినిస్టర్ గారు హౌస్‌లోకి రాగానే దాని పైన కూడా స్టేట్‌మెంటు ఇప్పిద్దాం. దయచేసి మీరు సహకరించండి. You are leaving me with no option. It is very unfortunate. I am disappointed that in a short session, you are not able to utilize the time. I have tried my level best. I have asked all the parties to cooperate. You must cooperate. Please.... Please..... Rajender garu.. please call your Members back.

(మైనారిటీ విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని తె.దే.పా. సభ్యులు శ్రీ పి. రేవంత్‌రెడ్డి నినాదాలు చేయసాగారు)

I have to get the House back to order. Please.... I have to get the House back to order.

(Interruptions continued from T.D.P.)

It is very unfortunate situation.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు "రైతుల సమస్యలపై వెంటనే చర్చ ప్రారంభించాలి" అంటూ సభకు తీవ్ర అంతరాయం కలిగించసాగారు)

దాన్ని గురించే కదండీ ఇప్పుడు నేను మాట్లాడేది. What is happening here? రైతుల గురించే కదా షార్ట్ డిస్కషన్ అని నేను చెబుతున్నది. You cannot have dual agenda.

(ఈ దశలో తెలుగుదేశం, ప్రజారాజ్యం మరియు తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీలకు సంబంధించిన గౌరవ సభ్యుల నుండి సభకు తీవ్ర అంతరాయం కొనసాగింది.)

మ.12.10

MR.DEPUTY SPEAKER : House has to come to order. House has to come to order.

(అంతరాయం)

స్టేట్‌మెంటు ఇప్పిస్తానండీ. I have already spoken to the Home Minister. She is in the Council. హోమ్ మినిస్టర్ గారు వచ్చిన తరువాత తప్పకుండా స్టేట్‌మెంట్ ఇప్పిస్తాను. ప్రభుత్వం

అంగీకరించింది, ముఖ్యమంత్రి గారే నిన్న మీకందరికీ స్వయంగా చెప్పారు. రైతుల సమస్యలపైన చర్చించు కున్న తరువాత వెంటనే విద్యార్థులకు సంబంధించి ప్రభుత్వం తప్పకుండా స్టేట్‌మెంటు ఇవ్వడానికి సిద్ధంగా ఉందండీ.

(అంతరాయం)

దయచేసి సహకరించండి. రైతుల సమస్యలను ప్రక్కన పెట్టాల్సిన అవసరం మనకు లేదు. ఖచ్చితంగా వారి సమస్యల గురించి చర్చించుకుందాం.

(తీవ్ర అంతరాయం కొనసాగింది)

This is not acceptable.

(తీవ్ర అంతరాయం కొనసాగింది)

She is ready with the Statement. Today Government makes the Statement. హోమ్ మినిస్టర్ గారు కౌన్సిల్లో ఉన్నారు. రాగానే స్టేట్‌మెంట్ ఇప్పిస్తాను. ఇంతసేపు నేను ఛాంబర్‌లో మీటింగు ఏర్పాటు చేసి చెప్పింది దాన్ని గురించే కదండీ.

(తీవ్ర అంతరాయం కొనసాగింది)

House has to come to order. దయచేసి కూర్చోండి.

(తీవ్ర అంతరాయం కొనసాగింది)

Next item in the Agenda, రైతుల సమస్యల పైనే కదండీ. మీరు దాన్ని గురించి ఆవేదన చెందుతారేంటీ.. రైతుల సమస్యల గురించి షార్ట్ డిస్కషన్ టేకప్ చేద్దామని నేను కోరుతున్నాను. దాన్ని గురించి మీరు అభ్యంతరం చెబితే ఎట్లా? మీ స్టాండు నాకు అర్థం కావడం లేదు.

(టీ.డీ.పీ. సభ్యులు ఉప సభాపతి పోడియం వద్ద నిలబడి " ముఖ్యమంత్రి గారితో ప్రకటన చేపించాలి " " రైతు సమస్యల పైన చర్చ జరగాలి " " విద్యార్థులపైన పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలి" అంటూ తీవ్ర నినాదాలు కొనసాగించారు)

MR.DEPUTY SPEAKER : Listen to me. I am assuring the House. విద్యార్థులకు సంబంధించిన కేసుల గురించి, రెతులకు సంబంధించిన సమస్యల గురించి....

(టీ.డీ.పీ. సభ్యులు ఉప సభాపతి పోడియం వద్ద నిలబడి "కాలయాపన చేస్తున్న ప్రభుత్వం'' అని నినాదాలు చేస్తూ సభకు తీవ్ర అంతరాయం కలిగించసాగేరు)

MR.DEPUTY SPEAKER : Very unfortunate situation.

The House is adjourned for 15 minutes.

(The House then adjourned for 15 minutes at 12.12 AM)
మ.12.30

**(విరామానంతరం సభ తిరిగి మ.12.32 గంటలకు సమావేశమైనది. గౌ.ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

**(టి.డి.పి మరియు టి.ఆర్.ఎస్ సభ్యులు ప్లకార్డులు చేతపట్టుకుని "రైతుల సమస్యలపై వెను వెంటనే చర్చను చేపట్టాలి", "విద్యార్థులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలి" అంటూ పోడియం వద్దకు వచ్చి నినాదాలు చేయసాగారు)**

MR.DEPUTY SPEAKER: The House belongs to everybody. We cannot run the House like this. రాష్ట్రాన్ని ఆదుకునే అన్నదాత గురించి మనం చర్చించుకోలేకపోతున్నామంటే చాలా బాధగా ఉన్నది. విద్యార్థులపైన కేసుల ఎత్తివేత గురించి ప్రభుత్వం తరపు నుంచి స్టేట్‌మెంట్ ఇస్తాం, స్టేట్‌మెంట్ ఇచ్చిన తర్వాత మనం చర్చించుకోవచ్చని స్పష్టంగా మీకు హామీ ఇవ్వడం జరిగింది. The House is the property of everybody.

(INTERRUPTIONS FROM MEMBERS BELONGING TO TRS AND TDP PARTIES CONTINUED)

సభా సమయాన్ని మనందరం కూడా సద్వినియోగం చేసుకోవాలి గాని రాష్ట్రంలో ఈ రోజు రైతులకు ఏ విధమైన సమస్యలున్నాయనే దాన్ని గురించి చర్చించుకోకపోవడం నాకు చాలా బాధగా ఉన్నది. నేను ఫ్లోర్ లీడర్స్ మీటింగులో కూడా రైతుల సమస్యల గురించి చర్చించుకుందామని గంటన్నరపాటు కోరాను. మీరు ఇలా చేయడం ఏ మాత్రం కరెక్ట్ కాదు. ఈ సమావేశాలలో మనకు తక్కువ సమయం ఉన్నది కనుక దయచేసి మీరందరూ సహకరించండి. Please cooperate. It is very important that you should cooperate. Please advise your members to sit down. మనం ఇప్పుడు రైతుల సమస్యల గురించే కదా మాట్లాడుకునేది. రైతుల సమస్యలతో బాటు విద్యార్థులపై ఉన్న కేసుల ఎత్తివేత గురించి కూడా మాట్లాడుకుందామని చెబుతున్నాను కదా. It is very unfair. We will debate on this. మీ సమస్యలు, ఏ విధంగా వారికి మీ ప్రొటెక్షన్ కావాలో మీరే చెప్పండి. I am requesting on behalf of the House, all the Members let us take up the Business. It is very important that the Business should go on. దయచేసి మీరు మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. Please go back to your seats.

(INTERRUPTIONS CONTINUED FURTHER)

You are leaving me no choice. It is very unfortunate.

The House is adjourned to meet again at 9.00 a.m. on Monday.

(Then the House adjourned at 12.34 p.m. to meet again at 9.00 a.m. on Monday, the 13th of December, 2010.)